



18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,30 మార్చి 2025



## పిఠాపురం మున్సిపాలిటీలో

# రూ.1 కోటి నిధులు గోల్‌మాల్

- ఎటువంటి పనులు చేయకుండానే బిల్లులు చెల్లించిన వైనం
- రూ.12 లక్షల బిల్లు చెల్లించారు...ఆ పైపులైన్ ఎక్కడ ఉందో చూపించాలన్న కౌన్సిలర్
- గోల్‌మాల్ నిజమే ఉన్నతాధికారులకు నివేదించామన్న కమిషనర్
- మున్సిపల్ సాధారణ సమావేశం సాక్షిగా బయటపడ్డ ఘటన

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం మున్సిపాలిటీలో ఎటువంటి పనులు చేయకుండానే సుమారు రూ.1 కోటి రూపాయల బిల్లులు చెల్లించారన్న విషయం శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం సాక్షిగా బయటపడింది.మున్సిపల్ చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి రామారావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు శనివారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ పైలదర్గాజి ఇటీవల కాలంలో మృతి చెందడంతో కౌన్సిల్ సభ్యులు అందరూ సంతాపం వ్యక్తం చేశారు.ఎజెండాలోనిఅంశాలు ఒక్కొక్కటిగా చర్చిస్తుండగా సభ్యుల మధ్య తీవ్రవాదోపవాదాలు జరిగాయి. మున్సిపల్ కమిటీ ఏర్పాటు విషయంలో సభ్యుల మధ్య తీవ్ర చర్చ జరిగి తీవ్ర ఓటింగ్‌కు దారి తీసింది. ఎనిమిదో వార్డ్‌కౌన్సిలర్ బోనసుల శివ మాట్లాడుతూ తనవార్డులో జరిగిన పనుల విషయం లో అవకతవకలు జరిగాయని, పైపులైన్లు వేసినట్లుగా రూ.12లక్షల రూపాయల బిల్లులు చెల్లింపులు జరిగాయని,ఆపైపులైన్ ఎక్కడుందో చూపించాలంటూ కమిషనర్ నామ కనకారావుని నిలదీశారు. బిల్లు చెల్లింపులు జరిగిన మాట వాస్తవమేనని,కానీ అక్కడ




పైప్‌లైన్ లేదని, ఆపైప్‌లైన్ వేరేచోట ఉందంటూ కమిషనర్ చెప్పే ప్రయత్నం చేశారు. స్థానిక 10వ వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ ప్రతిపక్ష నేత అల్లవరం నగేష్ మాట్లాడుతూ పనులు జరగకుండా బిల్లులు ఎలా చెల్లించారని, పనులు చేయకుండా ఇలా బిల్లులు చెల్లించిన నిధులు సుమారు రూ.1కోటి రూపాయలు ఉన్నట్టుగా తెలిసిందని,

- తరువాయి 2లో..

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

మంత్రి కందులు దుర్గేష్

2లో..



# అత్యంత క్లిష్టమైన వ్యాధికి విజయవంతంగా చికిత్స

**- రోగి ప్రాణాలు రక్షించిన**
**రాజమండ్రి ఆర్.ఎ.సి.సి.హాస్పిటల్ ఐసియు వైద్య బృందం**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** అత్యవసర స్థితిలో రాజమండ్రి ఆర్ఎ సిసి ఐసియులో చేరిన 61 సంవత్సరాల వయస్సు గల మహిళకు 16 గంటల్లో చికిత్స అందించి రోగిని 5 రోజుల్లో డిశ్చార్జి చేశామని ఆర్ఎసిసి హాస్పిటల్ ఐసియు డివిజన్ వైద్యులు డాక్టర్ చంద్రమౌళి చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆమెకు డయాబెటిస్ అదుపులో లేకపోవడం వల్ల కిడ్నీలు కూడా దెబ్బతిన్నాయని, గత 5 రోజులుగా తీవ్రమైన శ్వాస సమస్యతో బాధపడుతూ, ఒక్కసారిగా కఫంలో రక్తం రావడం వంటి లక్షణాలతో ఆమెను మధ్యరాత్రి సమయంలో హాస్పిట ల్‌లో చేర్పించారని తెలిపారు. ఆమెను పరీక్షించగా:బ్లడ్ షుగర్ చాలా అధికంగా ఉండటం,ఊపిరితిత్తుల్లో నీరు చేరడం (పల్మనరీ ఎడెమా) వంటి లక్షణాలు ఉండడంతో వెంటనే వెంటిలేటర్‌కు జత చేయాల్సి వచ్చిందని చెప్పారు.దీంతో పాటుహిమో గ్లోబిన్ హఠాత్తుగా 11 నుండి 7కి పడిపోయిందని క్రియాటినిన్ స్థాయి 1.6 నుండి 4.5కి పెరిగిందని, మూత్రంలో రక్తపు గుర్తులు,కాళ్లపై చిన్న చిన్న గుబురు పుండ్లు కనిపించాయని వివరించారు.ఇవన్నీ కలిసి చూడగా ఇది ఒక అరుదైన, ప్రమాదకరమైన వ్యాధి అయిన పల్మో-రెనల్ సిండ్రోమ్ అనే సమస్య కావచ్చని వైద్యులు అనుమానించారని,. ఇది వాస్క్యులైటిస్ లేదా యాంటీ జిబిఎం డిసీజ్ కావొచ్చని అని ఊహించా మని డాక్టర్ చంద్రమౌళి చెప్పారు.ముఖ్యమైన చికిత్సలు 16 గంటల లోపల ఊపిరితిత్తులలో రక్తస్రావాన్ని నిర్ధారించేందుకు బిఎఎల్ పరీక్ష, కిడ్నీ బయాప్సీ, చర్మ బయాప్సీ, ఆటో ఇమ్యూన్ బ్లడ్ టెస్టులు,బలమైన స్టెరాయిడ్ మందు ప్రారంభంశనివారం, ఆదివారాలు వచ్చేస్తున్నందున బయాప్సీ నమూనా లను వెంటనే ఎయిర్ మెయిల్ ద్వారా పంపించడం జరిగిందని డాక్టర్ చంద్రమౌళి చెప్పారు.ఆదివారం నాటికి స్పష్టమైన నిర్ధారణ జరిగిందని, యాంటి-జిబిఎం డిసీజ్ కాదని నిర్ధారణ అయిందని తెలిపారు.పి-ఎ.ఎన్. సి.ఎ టెస్ట్ పాజిటివ్ రావడంతో వాస్క్యులైటిస్ అనే వ్యాధిగా నిర్ధారించారని డాక్టర్ చంద్ర మౌళి పేర్కొన్నారు.తక్షణ చికిత్సగాప్లా స్మాఫెరసిస్ (రక్త శుద్ధి) 5 సెషన్లు సైక్లోఫాస్ఫమైడ్ మెడిసిన్‌గురువారం అర్ధరాత్రి చేర్పించి, బుధవారం నాటికి (5 రోజుల్లో) వెంటిలేటర్ తీసివేయగలిగామని తెలిపారు.పస్తుతం రోగిని ఐసీయూ నుండి సాధారణ గదికి మార్చారని ఈ ఘన విజయానికి కారణమైన వైద్య బృందండా.రత్నాకర్ రావు (పల్మనాలజిస్ట్), డా.చంద్ర మౌళి (ఇంటెన్సి విస్ట్) డా.బిపిన్ కుమార్ (నెఫ్రాలజిస్ట్) ఆర్.ఎ సిసి ఇంటెన్సివ్ టీం అని సగర్వంగా చెప్పారు. వైద్యుల సమన్వయం, వేగవంతమైన నిర్ణయాలు, అత్యుత్తమ ఐసీయూ సేవలు ఉంటే ఎంత క్లిష్టమైన్నైనా సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని ఈకేసు ద్వారా స్పష్టమవు తోందని అన్నారు.. రోగి కుటుంబ సభ్యులే వైద్యులు కావడంతో, వారు కూడా మన వైద్యుల స్పందన, సేవలను ప్రశంసించారు.

## ఘనంగా కోటలో తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజవర్గం లో సామర్లకోట మఠం సెంటర్ వద్ద శనివారం తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యం లో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమనేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమారస్వామి,శ్రీకాంత్,కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు తదితరులు పాల్గొన్నారు.

## మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటాం -ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా, రాష్ట్రస్థాయిలో మా కుటుంబానికి అండగా ఉండే ప్రతి కార్యకర్తకు, అభిమానులకు రుణపడి ఉంటామని, ఎన్ని జన్మలెత్తినా వారి రుణం తీర్చుకో లేనిదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. న్యాయం కోసం నల్లమిల్లి కార్యక్రమం సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మహేంద్రవాడ గ్రామంలో కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశానికి నల్లమిల్లి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి అధికార పార్టీ నాయకుడు నాతో పోటీ పడే సత్తా లేక పోటీ నుండి నన్ను తప్పించాలని, నాకు టిక్కెట్టు రాకుండా చేయాలని విశ్వ ప్రయత్నాలు చేశారని నాకు, నా కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచి న్యాయం కోసం నల్లమిల్లి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి దిగ్విజయం చేశారని తదుపరి కూటమిలో భాగంగా నేను బిజెపి తరపున పోటీ చేయడం జరిగిందని, పార్టీ, గుర్తు మారినప్పటికీ అతి స్వల్ప కాలంలో నాకు అఖండ విజయం



అందించడంలో కార్యకర్తల కృషి మరవలేనిదని అన్నారు.

మాకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని నల్లమిల్లి అన్నారు. యేడాది క్రితం సంఘటనలు గుర్తుకు తెచ్చుకుని ఎమ్మెల్యే భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనాడు తమ కోసం ప్రాణత్యాగం చేయడానికి కూడా వెనుకాడని పలువురు కార్యకర్తలను సత్కరించారు.

# విపత్తుల నియంత్రణపై మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన

**తాళ్ళరేవు, మేజర్ న్యూస్ :** ప్రకృతి విపత్తుల గురించి హెచ్చరికలు జారీ చేసినపుడు ప్రజలు అప్రమత్త వహించి, విపత్తు నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టే సహయ, రక్షణ



కార్యక్రమాలకు సహకరించడం ద్వారా ప్రమాదాలను, నష్టాలను నివారించవచ్చునని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు తెలిపారు.శనివారం ఉదయం తాళ్ళరేవు మండలం, పిల్లంక గ్రామ శివారు కొత్తలంక గ్రామములో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో వరదలు, తుఫానులు వంటి విపత్తులు ఎదురైనపుడు వివిధ శాఖలు చేపట్టే రక్షణ, సహాయ కార్యక్రమాలు, విపత్తుల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ యంత్రాంగానికి అందిచాల్సిన సహకారం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రెవెన్యూ డివిజినల్ అధికారి ఎస్.మల్లిబాబు టీమ్ లీడర్‌గా పి.వేణుగోపాలరావు, అదనపు ప్రాజెక్టు సంచలకుల, సమగ్ర శిక్ష అభియాన్, కాకినాడ వారు నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ మాక్ డ్రిల్‌లో ఎస్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సబ్బంది, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, పశుసంవరర్ధన, ఆర్ అండ్ బి, ట్రాన్సుకో, ఇరిగేషన్, పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, పౌర సరఫరాలు, రవాణా, ఐసిడిఎస్, సమాచార శాఖ అధికారులు పాల్గొని వారి వారి శాఖల ద్వారా పాటింటే అప్రమత్త, విపత్తు నియంత్ర ˇణకు చేపట్టే రక్షణ, సహాయ పునరావాస కార్యక్రమాలను ప్రదర్శనా పూర్వకంగా కొత్తలంక గ్రామస్తులకు వివరించారు. నాలుగు ఈవెంట్లు నిర్వహించిన ఈ మాక్ డ్రిల్‌కు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై, ఉత్సుకతతో తిలకించి అవగాహన పెంపొందిచుకొన్నారు. అలాగే ప్రజ లు వివిధ అంశాలపై ఆసక్తితో అడిగిన అంశాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు.ఈ మాక్ డ్రిల్‌లో తాళ్లరేవు తహాశిల్దారు పితాని త్రినాధరావు, ఎంపిడిఓ కె.సత్యనారాయణ, ఎస్‌డిఆర్‌ఎఫ్ ఆర్‌ఎస్‌ఐ రఘు, యేసుబాబు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, డా. ఆర్.ఈశ్వర్ కుమార్, మెడికల్ ఆఫీసర్, తాళ్ళరేవు, డి.బ్రహ్మవేద, అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, తాళ్ళరేవు, ఎం.సూరిబాబు, డిప్యూటీ తహసిల్దార్, తాళ్ళరేవు, జి.ఎస్.వి.రామకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తాళ్ళరేవు, పలు ప్రభుత్వ శాఖ అధికారులు ఈ కార్యక్రమ ములో పాల్గొన్నారు. సునీత గంగాధర్, స్థానిక మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమాన్ని తిలకించి ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ప్రయోజనదాయకమని తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు మంత్రి కందులు దుర్గేష్



**అమరావతి :** ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ గొప్ప ప్రారంభం కావాలని భగవంతున్ని వేడుకున్న మంత్రి దుర్గేష్. తెలుగు వాళ్లు తొలి పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు. రాష్ట్ర ప్రజలందరికీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్. తెలుగువారికి ఉగాది పండుగ కొత్త సంవత్సరానికి నాంది పలికే రోజు అన్నారు.ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ గొప్ప ప్రారంభం కావాలని భగవంతున్ని ప్రార్ధించానని తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో భగవంతుడు శ్రేయస్సును, అమితమైన సంతోషాన్ని, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నాను అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు.

# పిఠాపురం మున్సిపాలిటీలో రూ.1 కోటి నిధులు గోల్‌మాల్

మొదటిపేజి తరువాయి

ఇది నిజమోకాదోచెప్పాలని నిలదీశారు.మున్సిపల్‌కమిషనర్ అవునని సమాధానం చెప్పడంతో సభ్యులంతా అవాక్కయ్యారు. ఎటువంటి పనులు చేయకుండా బిల్లులు ఎలా చెల్లింపు చేశారని అలా బిల్లులు పొందిన కాంట్రాక్టర్ల పేర్లు బయట పెట్టాలని డిమాండ్‌చేశారు. ఈఘటనపై ఉన్నతాధి కారులకు నివేదిక అందించామని కమిషనర్ తెలి పారు.రూ. 1కోటి రూపాయల నిధుల గోల్ మాల్ వెనుక మున్సిపల్ అధికారుల హస్తం ఉన్నట్టు తెలుస్తుంది.తమ తమవార్డుల్లో నెలకొన్న సమస్యలపై కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. ఎజెండాలో పొందుపరి చినఅంశాలను మెజార్టీ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యని ర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,17,930/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.44,117/-లు, కేశఖండన ద్వారా రూ.560/-, తులాభారం ద్వారా రూ.50/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.13,665/- మొత్తం రూ.1,76,322/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొ ని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్త మాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారా యణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్తెమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పణ



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ సినిమారోడ్డు కోటయ్యరెడ్డి వీధిలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ అమ్మవారికి కొత్త అమావాస్యను పురస్కరించుకుని స్థానికులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఉదయం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు గావిం చారు. స్థానికులందరూ కోలాహలం గా అమ్మవారిని దర్శించుకునేందుకు రావడం విశేషం. కొత్త అమావాస్య సందర్భంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పాటి. చలపతిరావు, జిల్లా తెలుగు యువత నాయకులు పాటి సంపత్ కుమార్, ఐటిడిపి మండల ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళు అనే నినాదంతో 4 దశాబ్దాల కిందట నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించారనీ, పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారాన్ని స్థాపించి చరిత్ర సృష్టించారని, ఎన్నో పథకాలను తీసుకొచ్చారనీ, మహిళలకు అండగా నిలిచారు,పేదలకు 2 రూపాయలకే కిలో బియ్యాన్ని అందించారు అని, అంతే కాకుండా గవర్నమెంట్ బడులలో తిండి వసతిని కల్పించారు అని, మద్యపానాన్ని నిషేధించారని, అంతే కాకుండా తెలుగోడి సత్తా ఏంటో దేశానికి వెన్ను చాటారని, ఢిల్లీ అధిష్ఠానాన్ని సైతం వణుకు పుట్టించేలా చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగోడి ఆత్మ గౌరవానికి ప్రతీక.. మధ్యలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు, అయినా సరే పట్టు వదలకుండా కృషి చేసి మళ్ళీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, ప్రజలకి మరింత దగ్గర అయ్యారన్నారు. కష్టం వచ్చిన ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచేవారు ..ప్రజలకి రామరాజ్య పాలనను అందించారు.. అందరి గుండెల్లో సిరస్థాయిగా నిలిచిపోయారు.. తెలుగు ప్రజందరు దేవుడిలా ఆరాధించారన్నారు. ఆ రోజుల్లో ఆయన ఫోటో లేని ఇల్లు ఉండేది కాదన్నారు. ఎన్టీఆర్ అల్లుడైన చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు చేపట్టారు..మామకు తగ్గ పాలనను ప్రజలకు అందించారు.. అంతే కాకుండా అభివృద్ధి అంటే ఏంటో ఆయన ప్రభుత్వంలో చూసాము.. ఇంకా ఎన్నో అభివృద్ధి పథకాలను తీసుకొచ్చారు.. రైతులకు అండగా నిలిచారు.. నిరుద్యోగుల పాలిట దేవుడిలా మారారు అని, ప్రజలు మంచి పాలన అందచేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరిహద్దు వెంకన్న, బానోత్ సక్రం, భానోత్ అశోక్, వార్డ్ మెంబర్ అలవాల వెంకటరావు, దాడి చిన్న సూరయ్య, తంగేళ్లపల్లి పుల్లయ్య చారి, కొమ్మరోజు కొండబాబు, దాడి రామకృష్ణ, దాడి శ్రీనివాస రావు, సగ్గుర్తి శంకరం, దాడి ప్రకాష్ రావు, పరివి నాగేశ్వరావు, పాలడుగు నవీను, గుమ్మడి నరసింహారావు, కొర్రపాటి సాయి, కోతుర్తి. గోపాలకృష్ణ, కొత్తుర్తి కోటయ్య, కోతుర్తి శ్రీకాంత్, కోతూర్తి సత్యనారాయణ, దుద్దుకూరి వీరబాబు, ఆనుగోజు అశోక్, సద్దెనపు సత్యనారాయణ, మాదంపురపు శేఖర్, చిర్రా వెంకటేశ్వర్లు, మల్లారపు సత్యనారాయణ, రాసాల మధు, సిరా ఎంకన్న, సిర్ర గంగరాజు, ఇలా సాగరపు నరేష్, చిక్కాల సత్యం, చింతకాయల వెంకటేశ్వర్లు, కేదారపు సత్యనారాయణ, చింతకాయల సత్యనారాయన, సద్దెనపు వెంకటేశ్వర్లు, సిలువేరు శీను, సిలివేరి సత్యనారాయణ, జట్ల నాగేశ్వరావు, సద్దెనప శివ, గుమ్మడి సాయికిరణ్, రెడ్డిబోయిన సాయిబాబా, లంకెపల్లి సత్యం, వలపర్ల మహేష్, వలపర్ల రాజేష్, వలపర్ల సత్తిబాబు, వలపర్ల సురేష్, పెరమళ్ళ నాగయ్య, లకమల వెంకటేశ్వర్లు, మాచర్ల సురేష్, దేగల వెంకటేశ్వర్లు, దేగల సత్యనారాయణ, నక్కా కృష్ణార్జునరావ్, దాసరి పూర్ణ, తంబాల వెంకటకృష్ణ, సూది పాక నాగరాజు, దేగల వీరరాఘవులు, ఉమ్మినేని సతీష్, తేజావత్ లక్ష్మణ్, బానోత్ అశోక్, అజ్మీర హరీష్ అజ్మీరా, అనిల్ అజ్మీరా, కోటి నాయక్, అజ్మీర శ్రీధర్, గుగులోత్ కోటయ్య, గూగులోత్ చందర్, గూగుల్ చరణ్ రావు, బానోత్ రాజేష్, ఇస్లావత్ వీరన్న, బానోత్ సేట్యా, బాణోత్ కిషన్, జాటోత్ చరణ్, గుండి సీతారాములు, గుండి రమేష్, గుండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మధ్వ సభలో ఉగాది



కాకినాడ,మేజర్‌న్యూస్ : శతాబ్దాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన కాకినాడ రామారావుపేటలో ఉన్న మధ్వసభ ప్రాంగణంలో సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో విశ్వవసు నామ ఉగాది సందర్భంగా ఆదివారం సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు కమిటీ కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని మాధ్వపురోహితులు యాతగిరి పరశురామచర్ల, చిల్లరిగ హనుమంత ఆచార్, యాతగిరి మద్వేష్ లు నిర్వహిస్తారని, అనంతరం తీర్థప్రసాద కార్యక్రమం ఉంటుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## గోపాలపురంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభ



రావులపాలెం,మేజర్‌న్యూస్ : మండల పరిధిలో గోపాలపురం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ హాజరయ్యారు. ముందుగా నాయకుడు కార్యకర్తలుతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతు పేదోడికి పట్టెడన్నం పెట్టాలని ఉద్దేశంతో కూడు, గూడు గుడ్డ నివ్వాలనే ఆలోచనకు బీజం వేసిన రోజు ఈ రోజు అని, అయన ఆశయం నెరవేరే రోజు అని.. కిలో రెండు రూపాయలు బియ్యం, ఇండ్ల స్థలం కాలానీలు, జనతా వస్త్రాలు, పేదలకు సూపరిపాలన అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన రోజు ఈరోజు అని ఘనంగా చాటారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం గ్రామ టిడిపి అధ్యక్షులు అధికారి నాగేశ్వరరావు (నాగు), సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఆలయంలో చీరకు నిప్పు అంటుకుని భక్తురాలికి గాయాలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అపశృతి చోటు చేసుకుంది. రాయవరం మండలం వెద్దూరు గ్రామానికి చెందిన భక్తురాలు ఎం.పద్మ చీరకు నిప్పంటుకుని గాయాలు పాలయింది. భక్తులు తెలిపిన వివరాలు ప్రకారం వెద్దూరు గ్రామానికి చెందిన ఎం.పద్మ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చింది. కొత్త గృహం నిర్మించుకునేందుకు మొక్కుల్లో భాగంగా గృహ సంకల్పా పూజలో ఇటుకలు మొక్కు చెల్లిస్తుంది. మెరుగైన చికిత్స కోసం బంధువులు రాజమండ్రి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు బాధితురాలిని పరామర్శించి వైద్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## విక్టరి వెంకటరెడ్డికి ఆంధ్ర నాటక కళాపరిషత్ జీవిత సాఫల్య సాధన పురస్కారం

– హైదరాబాద్‌లో ఘన సత్కారం అందుకున్న వెంకటరెడ్డి



రావులపాలెం, మేజర్‌న్యూస్ : రావులపాలెంకు చెందిన మాజీ సర్పంచ్, విక్టరి సంస్థల అధినేత, సి.ఆర్.సి రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరి వెంకటరెడ్డి)ని ఆంధ్ర నాటక కళాపరిషత్ జీవిత సాఫల్య సాధన పురస్కారం వరించింది. దీంతో ఆయనను హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు ఆంధ్ర నాటక కళాపరిషత్ 96వ వార్షిక నాటకోత్సవాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా విక్టరి వెంకటరెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి పురస్కారాన్ని అందచేసి ఘనంగా సత్కరించారు. విక్టరి వెంకటరెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు సి.ఆర్.సి నాటక కళాపరిషత్ ద్వారా నాటక రంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని ఆంధ్ర నాటక కళాపరిషత్ పెద్దలు, సినీ ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలకు సన్మానం



రావులపాలెం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ కార్యకర్తలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వీరిలో ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన మజ్జి సూరిబాబు గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించారని, ముఖ్యంగా వైద్యానికి సంబంధించి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డపునేని త్రినాథ్ ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామ సర్పంచ్ గా పని చేసి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఆలమూరు గ్రామంలో పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీకి ఎన్నో సేవలు అందించిన కుడుపూడి చిన్న పాపారావు ఎన్నో సేవలు అందించారన్నారు. రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకున్నారని పార్టీకి సేవలు అందిస్తున్నారని తెలిపారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మేటి రాఘవులు పార్టీ కార్యక్రమాలలో ముందుండేవారని చెప్పారు. అల్లూరి పెద కృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సోదరుడు సత్తిరాజుతో కలిసి పొడగట్లపల్లి గ్రామంలో పార్టీకి అంకితభావంతో పని చేశారని, నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన చురుగ్గా పాల్గొని ఇప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కొత్తపేట మండలం అవిడి గ్రామానికి చెందిన తోరం త్రిమూర్తులు పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ పార్టీని ముందుండి నడిపించారని, పార్టీని పటిష్టపటం చేయడంలో నాలుగు దశాబ్దాలుగా తన వంతు పాత్ర పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన గొలకోటి సుబ్బారావు ఆది నుంచీ తెలుగుదేశం పార్టీలో చురుకైన నేతగా గుర్తింపు పొందారని కొత్తపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశారని చెప్పారు.తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన వీరిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

## అభిమానుల కోలాహలం మధ్య వనమాడి ఉమాశంకర్ జన్మదిన వేడుకలు

– భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు



కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ యువనేత, మాజీ కార్పొరేటర్ వనమాడి ఉమాశంకర్ జన్మదిన వేడుకలు ఆద్యంతం ఉత్సవ వాతావరణంలో ఆయన అభిమానులు నిర్వహించారు. తమ నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకొని నగరం అంతా ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్స్, కటౌట్స్ తో ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాట్లు చేసారు. ఒక పక్క తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం, మరో పక్క యువ నాయకుడు వనమాడి ఉమాశంకర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంతో నగరం అంతా పండుగ వాతావరణం నెలకుంది. జగన్నాధపురం చర్చ్ స్క్వేర్ సెంటర్ జనసముద్రంగా మారింది. దీంతో సినియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, సిటీ ఎమ్మెల్యే కొండబాబు సోదరుడు వనమాడి సత్యనారాయణ నివాసం అభిమానులతో కిక్కిరిసి పోయింది. నగరానికి చెందిన ప్రముఖులు, వ్యాపారులు, పారిశ్రామిక, వాణిజ్యవేత్తలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు యువనేత ఉమాశంకర్‌కు పుష్పగుచ్చాలు, గజమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల బర్త్‌డే కేకులు కట్ చేసి తమ అభిమానం చాటుకున్నారు.

# పిడిఎఫ్ ఎల్లప్పుడూ ప్రజాపక్షమే

– ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ సదస్సులో ఎమ్మెల్సీ ఐ.వి




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చరిత్రలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్ ) ఎల్లప్పుడూ ప్రజా పక్షమే వహించిందని ఎమ్మెల్సీ ఐ.వి. పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కాకినాడ యుటిఎఫ్ హొంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో "శాసనమండలి – పిడిఎఫ్ పాత్ర" అనే అంశంపై సదస్సు జరిగింది. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐవి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. 2007లో ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి పునరుద్ధరణ జరిగిన తరువాత పిడిఎఫ్ తరపున చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్, రామిరెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యం, డా.గేయానంద్, ఎంవిఎస్ శర్మ వంటి వివిధ రంగాల నిపుణులు, విద్యావంతులు 13 మంది 17 సార్లు ప్రజాపక్షాన నిలబడ్డారని పేర్కొ న్నారు. రాజ్యాంగం ప్రకారం శాసనమండలి ఏర్పడినప్పటి పరిమితులు ఉన్నాయన్నారు. చట్ట ప్రకారం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పిడిఎఫ్ సభ్యులు ప్రజా ఉద్యమాల డిమాండ్లను, వివిధ ప్రజా పక్షాల కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళడంలో క్రియాశీలపాత్ర పోషించారన్నారు. అదేవిధంగా పార్లమెంటరీ రంగంలో విలువలను నిలబెట్టడానికి పిడిఎఫ్ సభ్యులు ఆచరించిన నడవడిక స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. పిడిఎఫ్ ఎల్లప్పుడూ ప్రజా పక్షమే అని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. సదస్సుకి ముందుగా దువ్వ శేషబాబ్జీ రచించిన నవ సమాజం కోసం పుస్తకాన్ని రిటైర్డ్ లెక్చరర్ కట్టా కృష్ణారావు పరిచయం చేసారు. తూర్పుగోదావరి జిల్లా శ్రామిక వర్గ పోరాటాల చరిత్రే ఈ పుస్తకమని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి, సామ్రాజ్యవాద వ్యతిరేకతో పాటు భూస్వామ్య, జమీందారీ దోపిడీలపై తిరుగుబాటు బావుటా ఎగురవేసి ఉందన్నారు. మట్టిలో మాణిక్యాలు వంటి సామాన్యులు అసామాన్యమైన సాహసాలు త్యాగాలు ఏవిధంగా చేసారో ఈ పుస్తకంలో ఉన్నాయని, సమాజ మార్పు కోరే ప్రతి ఒక్కరూ నవ సమాజం కోసం చదవాలన్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల చిత్రపటానికి ఐవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దూసర్లపూడి రమణరాజు, పుస్తక రచయిత దువ్వ శేషబాబ్జీ, ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు. సదస్సుకి సిహెచ్.వి.రమణ ఆహ్వానం పలుకగా ఎమ్.వి. సాయిరాం వందన సమర్పణ చేశారు.

# శ్రీవారి 'శ్రీకరశుభకరం' హనుమగరుత్మంత

– స్వయంభూ గణపతి పీఠంలో
79వ జపయజ్ఞ పారాయణ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** తండ్రి మాట, తల్లి మాట పాటించిన శ్రీరాముడు, గరుత్మంతుడు, ఆంజనేయుడు లోక ఆరాధ్యులయ్యారని, ధర్మాన్ని ఆచరిస్తేనే శ్రీవారి అనుగ్రహం కలుగుతుందని భోగిగణపతి పీఠం పేర్కొంది. శ్రీవారి 79వ జపయజ్ఞపారాయణ సందర్భ ంగా సూర్యారావుపేట దూసర్లపూడి వారి వీధిలో వేంచేసియున్న స్వయంభూ భోగిగణపతి పీఠంలో తోమాల సేవ నిర్వహించారు. కలియుగంలో అవతరించిన వేంకటేశ్వరస్వామికి రుద్రాంశ సంభూతులైన






గరుత్మం తుడు, హనుమంతుడు క్షేత్ర పాలకులుగా వుంటారని వారి ఆరాధనతో శ్రీవారి శ్రీకర శుభాలు కలుగుతాయని పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు తెలిపారు.

తిరుమలలోని అఖండ హరినామ సంకీర్తన మండపంలో ప్రపంచ వ్యాపిత ఆరాధకులు నిత్యభజనలు చేయడం వలన క్షేత్రపాలకులైన హనుమంతుడు, గరుత్మంతుడు సదా తన్మయంతో ఆశీర్వదిస్తా రన్నారు. ఆనంద నిలయ వైభవాన్ని అఖండ సంకీర్తనలో తరించి పొందవచ్చన్నారు. అభిషేకించిన దానిమ్మ పండ్ల రసాన్ని తీర్థంగా పంపిణీ చేశారు.

# జిల్లా అంతటికీ ఒకేచోట కోకో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుపై యోచన

– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా 2,400 ఎకరాలలో సాగవుతున్న కోకో పంట ఉత్పత్తులకు ఒకచోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు యోచన చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి కోకో కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ తీరు పట్ల సరైన అవగాహన లేక గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్నారనీ ఈ నేపథ్యంలో జిల్లా అంతటికి ఒకేచోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పి రైతులకు కాయ రూపంలోనే గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు జిల్లా అంతటికి ఒకేచోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు శాస్త్రీయ విధానాలపై ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయనున్నట్లు వెల్లడించారు.

రైతులు నేరుగా కోకో కాయను నేరుగా ఈ ప్రాసెసింగ్ యూనిట్కు తరలించి గుజ్జును విక్రయించుకునే అవకాశం కల్పించే దిశగా కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. యూనిట్ నెలకొల్పేందుకు వివిధ రకాల కో కో ప్రాసెసింగ్ యూనిట్లు సహకారం మరియు ఉద్యాన విశ్వవిద్యాల యం సాంకేతిక సహకారం కోరాలని ఆదేశించారు. నేరుగా గుజ్జు నుండి అత్యంత నాణ్యత ప్రమాణాలతో ప్రాసెసింగ్ చేస్తూ గిట్టుబాటు ధరను పొందడానికి అవసరమైన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ అనుస రించాలని సూచించారు. కాయ నుండి గింజల వరకు ప్రాసెసింగ్ విధానాలపై రమ్య ఫుడ్స్ ప్రతినిధులు జిల్లా కమిటీ సభ్యులకు పూర్తి అవగాహన పెంపొందించారు. గుజ్జును ఏడు రోజులు పాటు బాక్సుల ద్వారా ప్రాసెస్ చేసిన పిదప ఐదు రోజులు పాటు ఫెర్మెంటేషన్, సీజన్లను బట్టి సోలార్ డ్రయ్యరులు ద్వారా ఎండపెట్టాలని తదుపరి గింజల నాణ్యతను అంచనా వేస్తూ గిట్టుబాటు ధరలకు విక్రయించేలా విధివిధానాలను రూపొందించాలన్నారు. ముఖ్యంగా పోస్ట్ ప్రాసెసింగ్ విధానాలపై శాస్త్రీయ సాంకేతిక విధానాలతో ప్రయోగాత్మకమైన అధ్యయనానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, కృషీవల ప్రతినిధి అడ్డాల గోపాల కృష్ణ, రమ్య ఫుడ్స్ ప్రతినిధులు సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అభ్యుదయ రైతు గుత్తుల సూర్య ప్రకాష్, ఉద్యాన అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రేపే శాంతి ర్యాలీ

– కాకినాడలో శాంతి ర్యాలీకి
సి.వై.ఎఫ్.అంతర్జాతీయ అధ్యక్షులు మూర్తి రాజు పిలుపు



**కాకినాడ: సువార్తికులు,** క్రీస్తు ప్రేమ ప్రబోధకులు బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా కాకినాడ క్రైస్తవ సమాజం సమక్షంలో మృతుని కుటుంబానికి ధైర్యం కోసం, సమాజానికి రక్షణ కోసం శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కాకినాడ క్రిస్టియన్ జాయింట్ కమిటీ తరపున సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు పిలుపునిచ్చారు. కుల, మత, పార్టీలకు అతీతంగా క్రైస్తవులు మాత్రమే కాక మానవతావాదులందరూ తమకు మద్దతు ప్రకటించు టకు వారి వారి బృందాలతో శాంతి ర్యాలీని పాల్గొననున్నట్లు తెలి పారు. ఈనెల మార్చి 31న సోమవారం ఉదయం ఏడు గంటలకు కాకినాడ భాను కూడా జంక్షన్ నుంచి కొండయ్య పాలెం ముత్తా గోపాలకృష్ణ వారిది మీదుగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ కు వినత పత్రాన్ని అందించనున్నారు. క్రైస్తవ సంఘాలు కుటుంబాలు తరలివచ్చి దివంగత ప్రవీణ్ పగడాల కుటుంబానికి ఆదరణ కొరకు ప్రార్థించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సివైఎఫ్ అడ్వైజర్ బిషప్ రెడ్డి జ్యోతి కుమార్,సివైఎఫ్ నాయకులు దూదిపాల్ శ్రీనివాస్, రెవ. సునీల్,ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, విజయ భాస్కర్, మచ్చా బుజ్జిబాబు, కొమ్ము రాజు, ఎన్.సి.సి నాయకులు మోసా అబ్రహం, బిషప్ జోసఫ్ బెన్ని, పరిమి ఐజాక్, డా.రిక్కీ గూటం, సివైఎఫ్ జిల్లా నాయకులు మాసా సుధీర్ సన్నీ, రాజాల ప్రవీణ్, జీవన్, తెలుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారు ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది

– ముప్వా శ్రీనివాస్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** తెలుగు వారు ఉన్నంతవరకు తెదేపా ఉంటుందని, టిడిపికి కార్యకర్తలే బలమని అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ముప్వ శ్రీనివాస్ అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక ఎటపాకలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు, కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్న నందమూరి తారకరామారావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ముప్వ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీకి సేవలు అందించిన పలువురు నాయకులను దుశాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ముప్వ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం చేపట్టిన పార్టీ టిడిపి నేని అని, పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, గొమ్ము కొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి గుడేటి రవి కుమార్, టిడిపి నాయకులు అనుగోజు మురళి, పెద్దేనేని వెంకటేశ్వర్లు, గోసుల విరాజు, పసుపులేటి రాంబాబు, దాడి ప్రవీణ్, ముప్వా రాము, పెద్దినేని వరలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వై.వి. సుబ్బారెడ్డిని పరామర్శించిన చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మాతృ వియోగంతో బాధపడుతున్న రాజ్యసభ సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని ఒంగోలులోని ఆయన స్వగృహం వద్ద కలిసి పరామర్శించినట్లు కొత్తపేట మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈయనతో కర్రి నాగిరెడ్డి కూడా పాల్గొన్నారు. అదే సమయంలో మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య (నాని), కైలే అనిలకుమార్, ఉప్పాల హారిక రాము కూడా పరామర్శించినవారిలో ఉన్నట్లు తెలిపారు.

# రూ.9.8లక్షల అపరాధ రుసుముతో వాహనాలు విడుదల

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని అక్రమంగా గ్రావిల్ తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసిన ఘటనలో రూ 9 లక్షల 84 వేల 398 అపరాధ రుసుము విధించగా చెల్లించి శనివారం 3వాహనాలు విడిపించుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి గుమ్మడి ఉషారాణి తెలిపారు. ఫిబ్రవరి 18న మండలం లోని సూరంపాలెం గ్రామ శివారు తెల్ల కొండ ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమిలో ఫారెస్ట్ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు, జెసిపి ని ఫారెస్ట్ అధికారులు సీజ్ చేసిన సంగతి పాటకులకు విధితమే. ఈ మేరకు వాహన యాజమాన్యం ఫారెస్ట్ అధికారులు విధించిన అపరాధరుసుము చెల్లించి వాహనాలను విడిపించుకోవడం జరిగిందని స్థానిక ఫారెస్ట్ అధికారులు తెలిపారు.




# నిడదవోలు నియోజకవర్గంలో రూ.30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**–పేద ప్రజల పాలిట కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తుందని తెలిపిన మంత్రి దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన నిడదవోలు నియోజకవర్గంలోని 27 మంది పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.30 లక్షల విలువైన చెక్కులను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా అందజేశారు. శనివారం నిడదవోలు పట్టణంలోని తనకార్యాలయంలోమంత్రి కందుల దుర్గేష్ పలువురు బాధితులకు రూ.29,50,639విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను అందుకున్న వారిలో నిడదవోలు పట్టణం ఎన్టీఆర్ కాలనీ, బ్రాహ్మణవీధి, బాలాజీ నగర్‌కు చెందినవారు, నిడదవోలు మండలంలోనిశెట్టిపేట,గోపవరం, సూరాపురం,తిమ్మరాజుపాలెం, కంసాలి పాలెం,తాళ్లపాలెం, కోరు మామిడి, సమిస్రగూడెం వారున్నారు.అదేవిధంగా ఉండ్రాజవరం మండలంలోని సూర్యారావు పాలెం, చిలకపాడు, వెలగదుర్రు, వడ్లూరు గ్రామం వారున్నారు.పెరవలి మండలం పెరవలి, ఉసులు మర్రు, ఖండవల్లి, కానూరు, కానూరు అగ్రహారానికి చెందిన పలువురు బాధితులున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 59 మంది బాధితులకు రూ.75,57,086 విలువైన సీఎంఆర్ఎఫ్, ఎల్ వోసీ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.






# శాంతి సహనం కోల్పోవడంతో ఎన్నో అనర్ధాలు

– పీఠాధిపతి ఉమర్ ఆలీషా
– ఘనంగా విశ్వగురు ఉగాది పురస్కారాలు ప్రధానం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శాంతి సహనం కోల్పోవడం ద్వారా మానవ జీవితంలో ఎన్నో అనర్ధాలు దారితీస్తాయని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఉద్బోధించారు. ఈ రెండింటి వల్ల సమస్యలకు మూలకారణంగా ఉంటుందని ఆయన హితోపదేశం చేశారు. శనివారం కాకినాడలోని ఓ హొటల్ లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ 2025 ఉగాది పురస్కాలను ఆయా రంగాల్లో నిష్ణాతులైన సుమారు 25 మందికి ఉమర్ అలీషా, విశ్వగురు ఫౌండేషన్ సీఈవో సత్యవోలు రాంబాబుల ఆధ్వర్యంలో వీటిని ప్రదాన చేశారు. ఈ సందర్భంగా ఉమర్ అలీషా మాట్లాడుతూ సమాజం వినాశనం వైపు కాకుండా వికాసం వైపు వెళ్లాలని సూచించారు. మానవసేవే మాధవ సేవ అని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అలాగే పకృతిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఏడాదికి మూడు మొక్కలను నాటాలని చెప్పారు. కష్టాన్ని అధిగమించి సాగితే విజయాలు వస్తాయని ఉమర్ ఆలీషా చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ఆయా రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని అభిలాషించారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన కొండా నరసింహారావు, తంగిశెట్టి మధుసూదన రావు, వింజరపు జనార్ధనం, డాక్టర్ రవికుమార్ చింత, పితాని త్రినాధరావు, డాక్టర్ కె.మురళీకృష్ణ, వింజరపు వెంకట సుబ్బారావు, ప్రగల్లపాటి కనకరాజు, డాక్టర్ మాచవరం వెంకటేశ్వర్లు, ఏ.వి.వి. జగన్మోహన్రావు, ఎర్రవాడ జగన్మోహన్రావు, ర్యాలీ సత్యనారాయణ, డాక్టర్ వరదానపల్లి కాశీ, బాణాల దుర్గాప్రసాద్, ఎం.రాధా, పోలిశెట్టి వెంకట దుర్గాప్రసాద్, చింతపల్లి వెంకటరెడ్డి, గుత్తికొండ మణి మాధురి, అలమండ ప్రసాద్, కుంచర్ల విజయభాస్కర్, బల్లా శ్రీనివాసరావు, కాండ్రు రాజా శ్రీదేవి, డాక్టర్ చేపా శ్రీనివాసరావు, నూతలపాటి ఫణి శ్రీ, పిల్లారిశెట్టి రాజేశ్వరి, కావలిపురపు బాలకృష్ణలు ఈ అవార్డులు అందుకున్నారు. వీరిలో సుమారు ముగ్గురు ఈ కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల రాలేనట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్ వీర శంకర్, ఈవెంట్ చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ, పైడికొండల కిషోర్ కుమార్, కేవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉగాది పురస్కార గ్రహీతలు ప్రసంగించారు.

## మారేడుమిల్లి మండలంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని మారేడుమిల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గురుకు శేషుకుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మల్లా దుర్గాప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ బషీర్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ,మాజీ మండల అధ్యక్షుడు బిశెట్టి అప్పాజీ, మాజీ మండల అధ్యక్షులు పుచ్చల గురునాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొడియం శ్రీనుబాబు, మారేడుమిల్లి మండల ఉపాధ్యక్షులు కర్రి సన్యాస రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దూడ సువర్ణ కుమార్, మండల కార్యదర్శి రేవుల జానకి రెడ్డి, అరుకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి దూడ ప్రణీత్. జనసేన తెలుగు యువత అధ్యక్షులు బీసెట్టి సత్య, చావడికోట సర్పంచ్ సాదల ప్రేమ్ కుమార్ రెడ్డి, జిఎం వలస ఎంపిటిసి సువర్ణ రాజ్, మండల యూత్ అధ్యక్షులు కాసగని వంశీకృష్ణ , మాజీ తెలుగు యువత అధ్యక్షులు మల్ల బలరం, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్. పెదకం శెట్టి రాము గారు జిఎం వలస గ్రామ కమిటీ అధ్యక్షులు మండల జనార్ధన్ రెడ్డి కత్తుల వెంకటరెడ్డి, సున్నంపాడు బూత్ ఇంచార్జ్ సారపు రాజన్న దొర, కంగల పండు దొర, పోడియం రాజేంద్రప్రసాద్, మడకం ప్రసన్న దొర, మారేడుమిల్లి ఐటీడీపీ మండల కోఆర్డినేటర్ పాము రాంబాబు, తెలుగు దేశం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన అధ్యయనోత్సవాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 25న ప్రారంభమైన ద్రవిడ వేద అధ్యయనోత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ముగిసాయి. ఉదయం ద్రవిడ వేద పారాయణం తీర్థ గోష్టి తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం స్వామివారు గరుడ, హంస, సింహ వాహనంపై ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. రాత్రి ఆళ్వార్ల పరమ పదోత్సవం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ కళాకారుల వాయిద్యం భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు ఇబ్బందులు లేకుండా వకుల మాత అన్నదాన సత్రంలో అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమాలను డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## దివిలి గ్రామంలో ఐ.ఆర్.ఎం.ఎ విశ్వవిద్యాలయం రూరల్ మేనేజ్‌మెంట్‌పై రైతులకు అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో క్రిబ్‌కో (నతీఅవష్ట్రఃశీ)ల జాతీయ స్థాయి సహకార సంస్థ త్రిభువన్ సహకారి నిర్ణయం పట్ల ఐ.ఆర్.ఎం.ఎ భారతదేశపు మొట్టమొదటి జాతీయ సహకార విశ్వవిద్యాలయం యొక్క ప్రాముఖ్యతను విద్యా శిక్షణా, అనుబంధ సంస్థలతో సహకార రంగానికి నైపుణ్యం కలిగిన నిపుణుల సమూహాన్ని సృష్టించడానికి డిగ్రీ, డిప్లమో మరియు సర్టిఫికెట్ల కోర్సును అందించడం జరుగుతుందని, క్రిబ్‌కో జిల్లా మేనేజర్ జి.భార్గవ్ తెలిపారు. దీనిలో భాగంగా సమర్ద్ ఇ జిఓ సూట్ వంటి డిజిటబుల్ ప్లాట్‌ఫామ్ యొక్క ప్రాముఖ్యతను ఆయన రైతులకు వివరించారు. రూరల్ మేనేజ్‌మెంట్, అంతర్జాతీయ సంస్థలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, స్వయం ఉపాధి మరియు చిన్న వ్యవస్థాలను ప్రొత్సహించడం, ఆవిష్కరణలు, పరిశోధనలు వంటివాటిపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరిడమ్మ దేవస్థానంలో పంచాంగ శ్రవణం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు 30వ తేది విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కరిం చుకుని ఉదయం 10గంటలకు పంచాంగ శ్రవణం, ఆలయ వేదపం డితులు, అర్చకులు, ఆసాదులచే నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణా ధికారిణి కె.విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలు పుతూ ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని, ఉగాదిపచ్చడి, అన్నదానంస్వీకరించాలని ఆమె కోరారు.

## చిక్కాల రామచంద్రరావుని సత్కరించిన వనమాడి కొండబాబు, జ్యోతుల నవీన్





కాకినాడ, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులు వనమాటి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, వనమాడి కొండబాబు చేతులు మీదుగా మాజీ మంత్రి, సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావుని మరియు కాకినాడ అర్బన్ నియోజవర్గానికి చెందిన పలువర్ సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను ఆవిష్కరింప చేసి కార్యకర్తలు అందజేశారు.

ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కొండబాబు మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం ఆనాడు అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని, ఆనాడు అన్న అడుగు జాడల్లో పైనుంచి నేటి వరకు సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు మరియు అనేక మంది నాయకులు కష్టనష్టాలను అధిగమించి తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం శ్రమించడం జరిగిందని, అన్న అడుగుజాడల్లో పైనించిన నాటి సీనియర్ నాయకులను సత్కరించడం చాలా ఆనందనియమని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు కలగా శివరాణి, తుపాకులు అంజిబాబు రెడ్డి, అశ్రిఫ్ అలీ, గుమ్మల్ల విజయలక్ష్మి, వడిసెల దాలమ్మ, బూంగా నూకాలమ్మ, ఎండి.జిలాని, తుమ్మల కొండలరావు, కర్రీ రాజారావు, పెరిమల బలరాం, బొడ్డు దేవరాజు, ఎండి ఆన్సర్, తుమ్మల సత్తిబాబు, కాలా నాగేశ్వరరావు, సరగడ వెంకటరమ ణారెడ్డి, పసగొడుగుల శేషగిరిరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి చిట్టప్ప, వనమాడి వీరబాబు, పాలెపు సూరిబాబు తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురంలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు పార్టీ జెండా ను బుజ్జి ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# పేదవారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ







**- నిస్వార్ధమైన కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం**
**- 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో**
**కొండబాబు, జ్యోతుల నవీన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పేదవారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నిస్వార్ధమైన కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ 43 వసంతాల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనసభ్యులు వనమాడి కొండబాబు, మాజీ మంత్రివర్యులు సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మా తెలుగు తల్లికి గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేసారు. అనంతరం సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు మరియు కాకినాడ అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువర్ సీనియర్ నాయకులు నాయకురాలును సత్కరించి మెమొంటో అందజేశారు.ఆ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగువారికి గుర్తింపు, గౌరవం నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతో వచ్చాయని, తెలుగుదేశం పార్టీ పెట్టిన వేళా విశేషం చాలా గొప్పదని, అందుకే తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ ఎదిగిందని, 1982 మార్చి 29న ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకుని 44 వ ఆవిర్భావ వేడుక జరుపుకోవడం మనందరికీ ఆనందదాయకమని అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి 9నెలల్లోనే అధికారం లోకి తెచ్చారని, బలహీన వర్గాలకు పక్కా గృహాలు, పెన్షన్లు, జనతా వస్త్రాలు, కిలో రెండు రూపాయలకే బియ్యం ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టారని కొండబాబు పేర్కొన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నిస్వార్ధ కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితంలో వెలుగు నిలుపుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలుతో ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చారని, అదే స్ఫూర్తితో చంద్రబాబు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పాలన కొనసాగిస్తున్నారని కోటిమంది సభ్యులతో, కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. క్కాల రామచంద్రరావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజల దేవుళ్ళ నినాదంతో, ప్రతి పేదవాడికి కూడు గుడ్డు నీడ కల్పించాలని ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని, పేదవాడి ఆర్ధిక తోడ్పాటు కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయులు అన్న ఎన్టీఆర్ అని, రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టివేయబడినప్పటికీ సీఎం చంద్రబాబు అభివృద్ధిని సంక్షేమాన్ని కొనసాగిస్తూ రాష్ట్రన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకె శ్రీనివాస్ బాబా, కలగా శివరాణి, గ్రంధి నారాయణరావు, సుంకర తిరుమల్ కుమార్, కొండమూడి సత్యనారాయణ, నృసింహదేవర విశ్వనాథం, ఎంఏ తాజుద్దీన్, కొల్లాబత్తుల అప్పారావు, ఎం.డి. జిలాని, ఒమ్మి బాలాజీ, ఎస్కే రహీం, సీకోటి అప్పలకొండ, ఎండీ ఖాన్, గుజ్జు దుర్గ బాబు, వడిసెల దాలమ్మ, కొప్పనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, అంబటి చిన్న, పసగడుగుల శేషగిరిరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, పేరుమల బలరాం, గుమ్మల్ల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లను అవమానపరిచే విధంగా వ్యవహారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీలో జరుగు అభివృద్ధి పనులలో అంచనాలకు మించి ఖర్చులు చూపిస్తున్నారని ఒకే ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తూ కౌన్సిలర్లను అవమానపరిచే విధంగా చూస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్ పేర్కొన్నారు.కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం శనివారం వైస్ చైర్మన్ మోజెస్ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో అనేక స్లం ఏరియా లలో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉండగా వాటిని పక్కన పెట్టి ఒకే ప్రాంతంలో అభివృద్ధి చేయడాన్ని తాము ఖండిస్తున్నామని పేర్కొన్నారు.కౌన్సిలర్లతో సంప్రదించకుండా అజెండాలో అంశాలను చేరుస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని మోజెస్ పేర్కొన్నారు.తాము అభివృద్ధి ని అడ్డుకోవడంలేదని ప్రజా ధనాన్ని దుర్వినియోగం కాకుండా చూస్తున్నామన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో 'ఎన్టీఆర్' చిరస్మరణీయుడు



**- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే శిరీష దేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తొలుత రంపచోడవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరణ చేశారు. అక్కడి నుంచి టిడిపి శ్రేణులతో ర్యాలీగా వచ్చి రంపచోడవరం ప్రధాన కూడలి వద్ద ఉన్న తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్గీయ తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మహోన్నత వ్యక్తిగా ఉంటారన్నారు. మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అంటూ ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రంపచోడవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ లోతా లక్ష్మణ రావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ నాయకులు పి.అనంత మోహన్, అడబాల బాపిరాజు, వై నిరంజనీ దేవి, కేశవ, బాపన్న దొర, సురేష్, మైనారిటీ నాయకులు ఎస్.కె ఇబ్రహీం, చోటు, వెంకన్న, గణపతి, సత్యవతి, వీరబాబు, సూర్యనారాయణ, చెల్లన్న దొర, బోసు, చక్రవర్తి, జనార్ధన్, నర్సిరెడ్డి అన్నారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


## వసతి గృహాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు, మౌలిక వసతులు మరమ్మత్తులు పూర్తి చెయ్యాలి



**- రానున్న విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఆయా పనులు పూర్తి కావాలి**
**- ప్రతి వసతి గృహానికి ఒక ప్రత్యేక అధికారినీ నియమించి పర్యవేక్షణా బాధ్యత అప్పగించాలి - కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ :** సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విషయంలో హేతుబద్ధీకరణ కలిగి ఉండాలని, మౌలిక వసతులు కల్పించే విధానంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతగా చేపట్టిన పనులను నిర్ణిత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమశాఖల అధికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిప్రశాంతి మాట్లాడుతూ, త్వరలో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నాటికి సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను హేతుబద్ధీకరణ విధానంలో అభివృద్ధి చేయాలని కోరారు. సామాజిక బాధ్యత వహించే విధానంలో భద్రత కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు . ఉపాధి హామీ పథకం కింద కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి ఆయా పనులు పూర్తి చేయాలని తెలియ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు లబ్దిదారులకు అందించే క్రమంలో బిసి కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ స్థానికంగా అందుబాటులో లేకపోవడం వల్ల ఆయా కార్యక్రమాల అమలు చేయడం పై తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సాంఘిక సంక్షేమ అధికారి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని, అందుకోసం నెలవారి ప్రగతి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. బిసి ఎస్సీ ఎస్టీ ల విద్యార్థులు , నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ కోచింగ్ పై కళాశాల స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. భూపతి రాజుపాలెం సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఖాళీ స్థలంలో ఎస్సీ లబ్ధిదారులకు చెట్లు పెంపకానికి, తద్వారా ఆదాయం సమకూర్చే క్రమములో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బడిబయట పిల్లలను గుర్తించి రాబోయే విద్యా సంవత్సరంలో తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందు కోసం జిల్లా విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ అధికారి తో సమన్వయం చేసుకోవాలన్నారు. నియోజక వర్గాల పరిధిలో డా బి ఆర్ అంబేద్కర్ భవాన్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని, ఇందు కోసం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో తగిన భూములను గుర్తించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి హాస్టల్స్ , వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య హేతుబద్ధత కలిగి ఉండేలా తక్కువ విద్యార్థులు ఉన్న వసతి గృహాలతో అనుసంధానం చేపట్టే కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. సామాజిక బాధ్యత కింద కంపెనీలు, వ్యక్తుల నుంచి సేకరించే నిధులతో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అదే విధంగా మరమ్మత్తులు చేపట్టి పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ కోసం ఒకొక్క వసతి గృహానికి ఒక ప్రత్యేక అధికారినీ నియమించుకుని పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంకలు పాల్గొన్నారు.

## వెదిరేశ్వరం గ్రామంలో మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్న్యూస్ :** రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో నూత నంగా నిర్మించిన మస్జిద్ ఎ అఫ్రోజ్ మసీదును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె.వి.సత్య నారాయణ రెడ్డి, చిలువూరి సతీష్ రాజు, సయ్యాపరాజు రామ కృష్ణరాజు, సాయి రాజు, సాధనల శ్రీను, గంట సుబ్బారావు, చిట్టూరి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.







# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణముల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు సంబంధించిన 31 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో సంస్థ వారి వీల్ చైర్లు, సిపి చైర్లు, రో లెటర్లు, బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిల్లు, చెవి మిషన్లు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఎంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మారిశెట్టి భద్రం ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా విభిన్న ప్రతిభావం అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, మూడు మండలాల ఎంఈఓ లు, యుటిఎఫ్ నాయకులు, మూడు మండలాల ఐఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.













